అభూత కల్పనే కానీ...

# మహాత్ముని స్వదేశ పర్యటన

'నారాయణ నారాయణ'

అంటూ వచ్చాడు దేవర్షి నారదుడు.

'ఏం నారదా! ఏమిటి మా భారతదేశ విశేషాలు'

ఆత్రుతగా ప్రశ్నించాడు - బోసినవ్వులు వెదజల్లే ఒకదివ్యమూర్తి.

'రేపు ఆగష్టు పదిహేను' అన్నాడు నారద మహర్షి.

అవును. 17 సంవత్సరాలు ఎర్రకోటమీద జాతీయ పతాకం ఆవిష్కరించి జాతికి ఉద్బోధిస్తూవుండేవాడిని అన్నాడు. చూపులో సమ్మోహనశక్తి పలుకులో ఆత్మవిశ్వాసంగల మరో మహావ్యక్తి.

"మీ హయాములో భారతదేశం ఎంతగానో పురోగమించింది. పంచవర్ష ప్రణాళికలేమిటి? నదులకు ప్రాజెక్టులేమిటి? ఉక్కు ఫ్యాక్టరీలేమిటి? .... అందుకే భారతీయులు యిదంతా మీరు వెలిగించిన దీపమనుకుంటూ వుంటారు అన్నాడు నారదమహర్షి.

'అవును! నా హయాంలో దేశము అనేక రకాల యిబ్బందులను ఎదుర్కొన్నా, అన్ని విధాల పురోగమించింది. రెండేళ్ల బళ్ళ యుగంనుంచి అణు యుగంలోని భారతదేశాన్ని తీసుకువెళ్ళడానికి ప్రయత్నించా' అన్నాడు ఆ మహావ్యక్తి.

'నారదమహర్షి ఆ దివ్యమూర్తివంక తిరిగి మీ వారసుడు, మీ వారసుని వారసుల హయాములో భారతదేశం సాధించిన అభివృద్ధికి కళ్ళారా చూస్తారా?' అన్నాడు.

'అల్లాగే!' తల వూపాడు ఆ దివ్యమూర్తి

'నేనూ వస్తాను... నేను భారతదేశంనుంచి వచ్చేసి రెండేళ్ళు దాటిందా!' - అన్నాడు మహావ్యక్తి. ఇంతలో పెద్దకలకలం బయలుదేరింది. ఏమిటోనని తల తిప్పేటప్పటికి.

'మేము ప్రాణత్యాగంచేసి సంపాదించిన స్వరాజ్యములో ప్రజలు ఎల్లా వున్నారో చూడాలని మాకూ వుంది.-

అనన్నీ స్వతంత్రవీరుల గొంతులు నారద మహర్షి అంగీకారంగా తల వూపాడు.

◆ ◆ ◆

'ఇది ఎవరిభవనం బ్రిటిష్ పాలనలో వైశ్రాయి భవనాన్ని మించివుంది- అని అడిగాడు గాంధీజీ.

ఇది ఒక మంత్రిగారిది. ఈ భవన నిర్మాణకు మరమ్మత్తులకు ఏటా కొన్నిలక్షల రూపాయలు ఖర్చుఅవుతాయి. కరంటుబిల్లుకు ఏటా కొన్నివేల రూపాయలవుతున్నాయి. పెట్రోలుఖర్చుకు యింకా కొన్నివేలు అవుతుంది.

'ఇంత ఆడంబరమా!' కొల్లాయి వస్త్ర ధారి ప్రశ్నించాడు.

'మంత్రిఅన్న తర్వాత కొంత ఆడంబర జీవితం వుండకతప్పదు' అన్నాడు నెహ్రూ.

'నిజము తప్పదు!.... ఇటీవల భారతప్రధాని ఆంధ్రదేశము పర్యటన జరుపుతూ విజయవాడ వచ్చారు ఆవిడ రెస్టు హవుసులో ఒక గంట బసచేసారు. అందుకుగాను లక్షరూపాయలుపెట్టి ఆ భవనాన్ని మరమ్మత్తు చేయించారు.' నారదమహర్షి అన్నాడు.

'నిజంగా నేనా!' అన్నాడు మహర్షుడు

◆ ◆ ◆

ఇంకాస్త ముందుకు వెళ్ళారు.

'ముంతాజ్ బీ చాల బాగుంటుంది'- పంపమంటారా? - ఒక ఖద్దరుదారి ప్రశ్నించాడు

పంపమన్నా? పంపు 'నాఓటు మీకేలేదయ్యా!' తూలిపోతూ,తుళ్ళుతూ అన్నాడు మరోఖద్దరుదారి.

'ఈయన ఎవరు!' మహాత్ముడు ప్రశ్నించాడు. ఈయన స్థానిక కాంగ్రెస్ నాయకుడు పి. సి. సి. మెంబరు. రానున్న ఎన్నికలలో అభ్యర్థులను నియమించే ఎన్నికల కమిటీలో ఒకసభ్యుని ఎన్నిక జరగవలసివుంది. ఆసభ్యుడు తమవాడే కావాలని యిరువర్గాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

కాంగ్రెస్‌లో పదవులకోసం మురాలా?'

స్వాతంత్ర్య వీరులలో ఒకగొంతు వినిపించింది'

'అందుకే! స్వాతంత్ర్యం పొందాక కాంగ్రెసును రద్దుచేయాలని చెప్పాను' అన్నాడు గాంధీజీ.

◆ ◆ ◆

ఇంకాస్త ముందుకు వెళ్ళారు అది ఒక నాయకుని శయ్యామందిరం ఆ మందిరంలో ఒక అలమారా. అలమార్ తలుపులపై నిలువెత్తు గాంధీ చిత్రపు చిత్రించబడివుంది. ఆనాయకుడు ఆ అలమారా తలుపుతీసాడు.

ఆ అలమారాలువున్న సీసాల చూసేటప్పటికి మహాత్ముడుకి నోట మాటరాలేదు. ఆ నాయకుడు తూలుకుంటూ వెళ్ళి సీసాలో ద్రవం గ్లాసులో పోసుకుని సోడా కలుపుకుని గటగటా తాగుతున్నాడు.

మహాత్ముడు నెహ్రూవంక ఏమిటిదంతా అన్నట్టుగా చూసాడు. నెహ్రూ ఏం మాట్లాడలేదు.

"మహాత్మా!... ఈయన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవాడు. మీరు ఎరుగున్నవాడే అనుకుంటాను" అన్నాడు నారదుడు.

"బాగా ఎరుగున్నాను అందుకే బాధపడ్తున్నాను" అన్నాడు మహాత్ముడు.

"మీరు ఎరుగున్నప్పుడు. ఈయనకు ఆస్తి ఎంతో తెలుసా?" నారదుడు తిరిగి ప్రశ్నించాడు" నాకు తెలిసినంతవరకు ఆస్తి ఏం లేదే!" అన్నాడు మహాత్ముడు.

"ఇప్పుడు- వీరికి సినిమా హాల్సు వున్నాయి. భవనాలు వున్నాయి. అయితే ఇందులో కొన్ని భార్య పేరుతోను, అల్లుడు పేరునో బావమరిది పేరునో వున్నాయి."

మహాత్ముడు సంగతి గ్రహించగలిగాడు.

నారదుడు, మహాత్ముడు తెలియకుండా మరో మంత్రి యింటికి- మంత్రిగారి క్రైవేటు గదికి వెళ్లారు, గుమ్మందగ్గర అడుగు పెట్టగానే మహాత్ముడు. ముందుకు అడుగు వేయలేకపోయాడు. మంత్రిగారి

Edited Printed, and Published by KANCHI VASUDEVA RAO, at Jayasri rinters, Masulipatam. Editor: Kanchi Vasudev Rao

ముందు ఓ బల్ల. దానిమీద ఖరీదయిన సీసాలు. ఎదురుగా సోఫాలో మిసమిసలాడే ఒక వయ్యారి.

"నారదా!... దేశంలో మద్యనిషేధం అమలులో లేదా?" – మహాత్ముడు బాధగా ప్రశ్నించాడు

'ఉంది :- ఏమయినా సరే మద్యనిషేధం కొనసాగవల్సిందే అని కాంగ్రెస్ ప్రభుత్వాలు అంటున్నాయి. కానీ మద్యనిషేధం ఎల్లా అమలవుతుందో తర్వాత తెలుసుకుందువు గాని.'

'ఏమిటీ ఘోరం :... కాంగ్రెస్ మంత్రి అయివుండి.'

"వారికి పర్మిట్లువున్నాయి"

"తాగడానికి పర్మిట్లా?" మహాత్ముడు ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

"అవును ఆరోగ్యకారణాలవల్ల నయితేనేం– మరేం కారణమువల్ల నయితేనేం వీరికి తాగడానికి అనుమతి ఇవ్వబడ్డుంది.

మహాత్ముడు ఇంక ఏం మాట్లాడలేదు తరచినకొద్దీ మరింత బాధాకరమయిన సత్యాలు బయటకు వస్తున్నాయి.

అల్లా అల్లా వెళ్తుంటే మరో మంత్రిగారి యిల్లు కన్పించింది.

"ఈయనను స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఎప్పుడూ చూడలేదే" అని ప్రశ్నించాడు మహాత్ముడు.

బ్రిటిష్‌వారు పరిపాలిస్తున్న రోజుల్లో ఆయన వారి నమ్మినబంటు. స్వాతంత్ర్యం రాగానే ఆయన కాంగ్రెస్ వాది అయ్యారు. ఇప్పుడు ఈయన మాటకున్న విలువ స్వాతంత్ర్యోద్యమ కాలంలో తమసర్వస్వమూ ధారపోసిన వారికి కూడాలేదు." అన్నాడు నారదుడు.

మహాత్ముడు ఏం మాట్లాడలేదు. అల్లా అల్లా వెళ్తుండగా ఆసుపత్రిలో వంటినిండా కట్లుతో వున్న ఒక వ్యక్తి కన్పించాడు.

"ఎవరు అతను...? ఎల్లా దెబ్బలు తగిలాయి?" మహాత్ముడు అడిగాడు.

ఈయన ఒక ముఖ్యమంత్రి మీద... కొన్ని ఆరోపణలు చేసాడు చేసిన వెంటనే కొందరు రౌడీలు ఆయన్ను చితగ్గొట్టారు.

"తెలుసుకొన్న కొద్దీ బాధగా వుంటోంది. స్వాతంత్ర్యం రాగానే ఆ సంస్థ రద్దయిపోతే ఈనాడింత బాధగా వుండేది కాదు... మరి ప్రజలు ఎల్లావున్నారు" మహాత్ముడు అడిగాడు.

"ప్రభుత్వానికి ఏ విధంగా తీసిపోవడం లేదు ప్రజలు. ప్రజలు యిదివరకూ ఏనాడు లేనంతగా నైతికంగా భ్రష్టులవుతున్నారు. ఆహారపదార్థాలలో కల్తీ – మందుల్లో కల్తీ... ప్రజలు అసత్యవాదులవుతున్నారు. అసత్యం చెపుతున్నందుకు సిగ్గు పడకపోగా. అది తెలివిగా, ఘనంగా పరిగణింపబడ్తోంది. ఉద్యోగస్థులు లంచగొండులవుతున్నారు. లంచం తీసుకోని వాడిని అసమర్థులుగా, తమ విరోధిగా పరిగణిస్తున్నారు.

"ఒక్క మాట చెప్పు నారదా, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ పందొమ్మిది సంవత్సరాలలో దేశం ఏమీ అభివృద్ధి చెందలేదా?"

"చెందలేదని అనడం అన్యాయం అనేక ప్రాజక్టులు కట్టాము. భారీ ఫ్యాక్టరీలు అనేకం స్థాపించబడ్డాయి. విద్య వైద్య సదుపాయాలు దిన దినాభివృద్ధి చెందుతున్నాయి. అన్ని దేశాలతో మైత్రిగా వుండడంవలన భారతదేశం పట్ల... సద్భావం. సానుభూతి ఈ దేశాల్లో కన్పిస్తూంది. దేశంలో ఎన్ని లోపాలున్నా... ప్రజాస్వామిక దేశంగా భారతదేశం సుస్థిరమై ప్రజాస్వామిక వాదుల ఆశాజ్యోతి అయింది" నెహ్రూ మధ్యలో అందుకుని చెప్పకుపోతున్నాడు.

"ఇవాళ గాంధీ ఫండు ఎంత వసూలయింది?" – ఒక వ్యక్తి రెండవ వ్యక్తిని అడుగుతూండడం మహాత్మునికి వినిపించింది.

"గాంధీ ఫండ్ అనగానే మహాత్ముడు ఆసక్తితో నారదుడి వంక చూసాడు.

నారదుడి ముఖం చిన్నపోయింది. జవాబు చెప్పలేదు. మహాత్ముడు రెట్టించి అడిగాడు.

"ఈ దేశంలో మద్యనిషేధం అమల్లో వుంది కానీ ప్రజల్లో తాగుడు అలవాటు ఏమాత్రం తగ్గకపోగా, అది మరింత పెరిగింది. ఆరోగ్యానికి అతి ప్రమాదకరమయిన కాపుసారా, నాటు సారా ప్రతి యింట తయారవుతోంది. స్త్రీలు కూడ తాగుడు అలవాటు చేసుకుంటున్నారు."

"మరి అధికారులు ఏం చేస్తున్నారు?"

"నామకః కొన్ని కేసులు పట్టుకుంటారు. దొంగసారా వ్యాపారం యథావిధిగా సాగడానికి. సదరు వ్యాపారస్థులు ఆయా అధికారులకు వాటా యిస్తారు. దాన్నే వాళ్లు తమ పరిభాషలో గాంధీ ఫండ్ అంటున్నారు."

మహాత్ముడు యింకా ఏం మాట్లాడలేకపోయాడు. కళ్ళ వెంబడి బొటబొటా కన్నీరు కారింది.

"ఇక పోదామా అన్నాడు నారదుడు."

"పోదాం... తిరిగి నేను భారతదేశంలో జన్మించవలసిన అవసరం కన్పిస్తోంది. నేనే కాదు. నెహ్రూ మాలవ్యా, తిలక్, బిపిన్ చంద్రపాల్. చిత్తరంజన్ దాసు. రాణా ప్రతాప్ శివాజీ, రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, అరవిందుడు ... వీరందరూ తిరిగి జన్మించాలి అప్పటికయినా భారతదేశానికి మోక్షంవుందో లేదో తెలియదు," అన్నాడు.

(కల్పితం)

## మూల్యం

(8వ పేజీ తరువాయి)

క్రమణ ప్రతిఘటించడానికి భారత సైన్యాలు ముందుకు వెళ్ళాయి. తను అగ్రస్థావరాలలో వున్నట్టు ఉత్తరం వచ్చింది.

◆ ◆ ◆

ఆలోచనలో మునిగివున్న వెంకట్రామయ్యగారు ఎవరో పిలిచినట్లు లేచి చూశారు. ఎదురుగా టెలిఫోన్ మెస్సెంజర్. వణుకుతున్న చేతులతో ఆయన టెలిగ్రామ్ అందుకున్నారు. మెస్సెంజర్ అక్కడ వుండలేక గిరుక్కున వెళ్ళిపోయాడు.